بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 28.04.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పవిత్ర ఉపదేశముల ఆధారంగా కష్టములు, ఇబ్బందులపై సహనము వహించు ఉపదేశము

**ప్రతి అహ్మదీ తమ బాధ్యతను అర్థము చేసుకున్నచో మన ప్రవర్తనలు, దుఆలతో అనేక సమస్యల పరిష్కారమగును.**

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.04.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

పాకిస్తాన్‌లో లేదా మరో దేశములో గాని జమాఅత్ పరిస్థితుల వలన సహనము పాటించే బదులు ప్రతిస్పందన చూపించాలని కొందరు నాకు గట్టి నిదర్శనములతో వ్రాస్తుంటారు. కొన్ని చోట్ల ఇందుకు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) అనుమతించారని ఉదాహరణలు కూడ ఇస్తుంటారు. వారి (రజి) తో జోడిస్తున్న ఈ విషయములు పూర్తిగా తప్పుడు మాటలు. చట్టమునకు లోబడి వారు (రజి) కొన్ని విషయములను తెలిపినారు. కాని అర్థరహితంగా, అనవసరంగా అల్లరిమూకల వలె ర్యాలీలు తీయుటకు వారు (రజి) అనుమతించలేదు. ఎక్కడైనా నిరసన తెలపుటకు అవసరమొచ్చినచో అందుకు వర్తమాన ఖలీఫా అనుమతి లభించినది. ప్రతి ఒక్క అధికారి నిలబడి ప్రజలను ప్రోగు చేసుకొని నిరసన తెలుపుట సముచితం కాదు.

భారత దేశ విభజన కంటే ముందు ఆంగ్లేయుల ప్రభుత్వముండెను. మన వ్యతిరేక అధికారులు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఉపన్యాసములను రెచ్చగొట్టే ప్రసంగములుగా నిర్ణయించి వారిని బంధించాలని కృషి చేశారు. కాని వారు ప్రతి సారి విఫలమయ్యేవారు. ఎందుకనగా హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) వ్యతిరేకులకు, ప్రభుత్వ అధికారులకు వారి అసలు ముఖమును చూపించి చివరలో జమాఅత్‌కు ఇట్లు సూచించేవారు. సందేశహరుల జమాఅత్‌ల పని ఎల్లప్పుడు సహనము వహించుట, చట్టమునకు లోబడి వుండుటయే. కావున వ్యతిరేక అధికారులు ప్రయత్నించినప్పుడల్లా వారి ప్రణాళికలు విఫలమైనవి. ఇస్లాం, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బోధనకు విరుద్ధంగా వారెలా మాట్లాడగలరు, ఇదెలా సాధ్యమగును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అనేక చోట్ల ఓర్పు, దుఆ కొరకు ఆదేశిస్తు ఇట్లన్నారు. నాజూకైన పాదములు గల వారు ముండ్లతో కూడిన రహదారులలో నాతో కలిసి నడవలేనివారు నిస్సందేహంగా నన్ను వీడవచ్చును. ఈ సహనము వలన మాత్రమే ప్రపంచములో అహ్మదియ్య జమాఅత్ ఒక విశిష్టత కలిగి ఉన్నది.

అనేక మీడియా వారికి కూడ తరచుగా నేనిట్లు సమాధానమిస్తాను. మమ్ములను ఇబ్బంది పెట్టేవారు, హింసకు గురి చేస్తున్నవారిలో నుండే అనేక మంది అహ్మదీయులైనారు. ఇంకా ఎక్కువ మంది వస్తున్నారు. మా స్వభావములు కూడ వారి వలెనే ఉండెను. అటువంటి ప్రతిస్పందనలే మనము చూపవచ్చును. కాని మనము ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించినాము. శాంతి స్థాపనకు, అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుటకు వారిట్లు బోధించారు. మీరు శాంతియుతంగా వ్యవహరించవలెను. కాని చట్టమునకు లోబడి తమ హక్కులను పొందుటకు ప్రయత్నించండి. ఇదే ప్రవక్తల చరిత్ర అని గుర్తుంచుకోండి. మనము సహనము పాటించవలెననే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు బోధించారు. ఈ సమాధానముపై ప్రజలు ఆశ్చర్యానికి గురైతారు. శాంతియుతంగా నివసించేవారి స్వచ్ఛమైన ప్రతిస్పందన ఇదే అని ప్రశంసిస్తారు కూడ.

ఓర్పు చాలా ముఖ్యమైన విషయమని హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) సూచించారు. ప్రవక్తల జమాఅత్‌ల అత్యంత ప్రాథమిక, ముఖ్యమైన కర్తవ్యములలో ఇదొక విషయమని తెలిపినారు. లేనిచో ఏ జమాఅత్ అభివృద్ధి చెందలేదు లేదా ప్రపంచమును తమ వెనుక నడవాలని ఇబ్బంది పెట్ట లేదు. ఈ కర్తవ్యమును చెల్లించనిదే ఏ జమాఅత్ సఫలమును పొందలేదు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. సహనము రెండు రకాలు. ఒకటేమనగా మానవుడు ప్రతిస్పందనకు శక్తి ఉన్నను అతడు సహనము వహించవలెను. రెంవడది ఎదురించుటకు శక్తి లేనప్పటిది. అనగా శక్తిహీనమైన సహనము. శక్తి ఉన్నను ఓర్పు వహించుటనగా హింసకు పాల్పడుతున్న వారికి సమాధానము ఇవ్వకపోవడమే, అల్లాహ్ తఆలా కొరకు సహనము వహించుటయే. శక్తి లేక సహనము వహించుటనగా ఆకాశ విపత్తుల సందర్భమున అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఓర్పుతో ఉండుటయే. అల్లాహ్ తఆలా వివిధ చోట్ల సహనమును బోధించెను. అల్లాహ్ తఆలా ఆదేశములను దృష్టియందుంచుకొని సహనము వహించుటకు మూడు అర్థములు గలవు. **మొదటిది:** పాపము నుండి దూరముండుటు, తమ దాని నుండి తమ మనసును నిలువరించుట. **రెండవది:** సత్కార్యములను నిలకడగా ఆచరించుట. **మూడవది:** గట్టిగా రోధించకుండా ఉండుట. మొదటి అర్థమును చూసినచో వరుసగా స్థిరత్వముతో తమ వైపు ఆకర్షిస్తున్న పాపముల నుండి దూరముండుట. భవిష్యత్తులో తమ వైపు ఆకర్షించే పాపముల నుండి కూడ దూరముండుటకు సిద్ధమగుట. రెండవ అర్థమును చూసినచో తాను ఆచరిస్తున్న సత్కార్యములను స్థిరత్వముతో ఆచరించుట. ఇంకా తాను పొందని సత్కార్యములను సైతం పొందుటకు కృషి చేయుట. మానవునికి అల్లాహ్ తఆలా సామీప్యము అందించేది కూడ ఒక రకమైన సహనము. ఈ సామీప్యము దుఆల వల్లనే లభించును.

అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ○وَاسْتَعِيْنُوْا بِالصَّبْرِ وَالصَّلٰوةِ ؕ وَاِنَّهَا لَكَبِيْرَةٌ اِلَّا عَلَى الْخٰشِعِيْنَ అనగా శాంతి చిత్తులై ప్రార్థనలు (నమాజ్) చేయుచూ సహాయ్యమును అర్థింపుము. నిజమునకు వినయశీలురకే ఇది సాధ్యము. అల్లాహ్ తఆలాతో భయపడువారే, వినయము వహించువారే అల్లాహ్ తఆలా ప్రీతిని పొందునట్టి ఇటువంటి సహనమును ప్రదర్శించగలరు. ఇంకా అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

وَالَّذِيْنَ صَبَرُوا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِمْ وَاَقَامُوا الصَّلٰوةَ وَاَنْفَقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً وَّيَدْرَءُوْنَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ اُولٰٓئِكَ لَهُمْ عُقْبَى الدَّارِ○

అనగా తమ ప్రభువు సంతోషము కొరకు నిలకడగా వున్న వారికి ప్రార్థనలు (నమాజ్) ఉత్తమముగా సలుపువారికి, మేము వారికిచ్చిన దానిలో రహస్యముగను బహిర్గతముగాను (మా మార్గములో) ఖర్చు చేయువారికి, పాపమును పుణ్యము ద్వారా దూరము చేయువారికి మాత్రమే ఈ అంతిమ స్థానము బహుమతిగా ఇవ్వబడినది. కావున స్థిర స్వభావము, వినయము, దుఆలతో అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశించుటయే సహనము. మనము మన స్థితులను అల్లాహ్ తఆలా బోధన ప్రకారము మార్చుకొని, మన జీవితములను గడుపుతూ, అల్లాహ్ తఆలా ప్రసన్నత మన ఉద్ధేశమైనప్పుడే ఇది సాధ్యమగును.

మనము నిరసనలు చూపినచో మరిన్న హింసలకు గురి చేయాలని, మన వ్యవస్థపై ఆంక్షలు విధించాలని శత్రువు కోరుతున్నాడు. ఇప్పుడు కొందరు ప్రభుత్వ అధికారులు వ్యతిరేకులకు సహకరిస్తున్నారు. ఇటువంటి నిరసనల వలన పరిస్థితులు ఇంకా దిగజారుతున్నాయి. జమాఅత్‌లో ఇటువంటి కొన్ని సంఘటనలు జరిగినవి. ఆయా సంఘటనల వలన జమాఅత్‌కు నష్టము కూడ వాటిల్లినది. కాని సహనముతో పరిస్థితులను చక్కదిద్దుటకు ప్రయత్నించినప్పుడు లాభము కూడ కలిగినది. ఈ విధంగా కొందరు అధికారులపై సానుకూల ప్రభావము కూడ పడెను. మనము విధ్వంసానికి పాల్పడినచో సందేశము పొందుతున్నవారిపై దుష్ప్రభావము కూడ పడును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఏ మార్పు కలిగించారని మేము జమాఅత్‌లో రావలెనని ప్రశ్నించే హక్కు వారికుండును. మనము జమాఅత్ విస్తృత ప్రయోజనమును దృష్టియందుంచుకొని సహనముతో కష్టములను భరించవలెను. ఇతరుల దౌర్జన్యములను సహనముతో భరించవలెను, ఓర్చుకోవలెనని మనకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బోధించారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో వారి సల్లం, అనుచరుల (రజి) ఓర్పును చూసే అనేక మంది విశ్వసించారు. ఇటువంటి ఉదాహరణలు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం హయాంలో కూడ లభిస్తాయి. అనేక మంది వారి (అ) ఓర్పు. సద్గుణములను చూసి వారి (అ) జమాఅత్‌లో ప్రవేశించారు. నేడు ఇవే పరిస్థితులు గలవు. గుర్తుంచుకోండి! అల్లాహ్ తఆలాపై నమ్మకము దృఢపడుటకు, పవిత్ర మార్పు కలుగుటకు ఇటువంటి కష్టములు ఎదురవడం కూడ అనివార్యమే. ఈ జమాఅత్‌లో ప్రవేశించి ఎవరైనా సహనము, ఓర్పును వహించనిచో అతడు ఈ జమాఅత్‌లో లేడని గుర్తుంచుకోవలెనని నేను మీకు తెలుపుతున్నాను. కనుక తమ సమస్యను అల్లాహ్ తఆలాకు అప్పగించండి. దూషణలు విన్నను భరించండి. నేను సహనము వహిస్తున్నప్పుడు మీరు కూడ సహనము వహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సందేశము నేడు ప్రతి దేశములో అందినది, జమాఅత్ స్థాపించబడినది. ఇదేదో నిరసనలు లేదా శక్తి ప్రదర్శనతో జరిగినదా లేక త్యాగములు, సహనము, దుఆల ఫలితముతో సంభవించినదా! నిశ్చయముగా మనము ఓర్పును ప్రదర్శించవలెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హజ్రత్ మూసా (అ) జాతీయులు వారిని వెంటనే స్వీకరించిరి. అందుకే వారికి వారి జాతి వలన ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదు. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ జాతి ద్వారా తిరస్కరణలు, ఇబ్బందులు ఎదురైనవి. వారికి వరుసగా 13 సంగిల వరకు ఆపదలు కలిగినవి. కాని అల్లాహ్ తఆలా వారికి సహనము, స్థిరత్వము

మాత్రమే బోధించెను. గత ప్రవక్తలు సహనము పాటించినట్లే నువ్వు కూడ సహనము పాటించుమని పదే పదే ఆదేశించబడెను. అందుకే వారెన్నడు అలసత్వము ప్రదర్శించక అడుగు ముందుకే వేస్తుండిరి.

ఒక గ్రామము నుండి ఒక అహ్మదీ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి, ఇట్లు వేడుకొనెను. నా గ్రామములో పాఠశాలలోని ఒక మౌల్వీ కఠిన వ్యతిరేకి అయినందున నన్ను చాలా ఇబ్బందికి గురి చేస్తుంటాడు. హుజూర్! అక్కడి నుండి అతని తబాదలా కావలెనని దుఆ చేయండి. వారు (అ) చిరు నవ్వు నవ్వి ఇట్లనిరి. ఈ జమాఅత్‌లో ప్రవేశించినందున దీని బోధనను పాటించుము. ఇబ్బందులు కలుగనిచో పుణ్యము ఎలా లభించును. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 13 సం॥ల వరకు బాధలను ఎదుర్కొనిరి. కాని సహనమునే బోధించిరి. ఈ పవిత్ర జమాఅత్‌ను ప్రపంచములో వ్యాపింపిజేయాలని అల్లాహ్ తఆలా సంకల్పించెను. అల్లాహ్ తఆలా వారి ద్వారా మీకు సహనమును బోధించదలచెను. కొంత కాలము ఓర్పు వహించిన తర్వాత ఏమియును లేదని మీరు చూస్తారు. ఇబ్బంది పెట్టు వ్యక్తి పశ్చత్తాపపడును లేదా నాశసనమైపోవును. సహనశీలురకు లెక్కలేని ప్రతిఫలము లభించునని అల్లాహ్ తఆలా తెలిపెను. ఇంకా ఇట్లనిరి. ప్రాపంచికులు వనరులను నమ్ముకొంటారు. కాని అల్లాహ్ విధిలేని స్థితిలో లేడు. కావున తమ కర్మలను శుద్ధి చేసుకోండి, నిర్లక్ష్యమును వీడండి. నిర్లక్ష్యము చేసినవారు షైతాన్‌కు బలైపోతారు. పశ్చత్తాపమును ఎల్లప్పుడు గుర్తుంచుకోండి, తద్వారా అది వృథా కాకుండా ఉండును. నిజమైన పశ్చత్తాపము మంచి విత్తనము వంటిది. తన సమయమున ఫలమునందించును. సహనము కొరకే మేము అల్లాహ్ తఆలా తరపున నియమించబడ్డాము. మీరు వారి కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారికి కూడ సన్మార్గమునందించుగాక! వారి (అ) అడుగుజాడలలో నడవడంతోనే మనకు సఫలము లభించును.

ఇంకా వారిట్లనిరి. మనకు విజయమునందించు ఆయుధములు ఇస్తిగ్ఫార్, తౌబహ్ (పశ్చత్తాపము) ధార్మిక విద్యల అవగాహన, దేవుని వైభవమును గుర్తుంచుకొనుట, ఐదు పూటల నమాజులు సలుపుటయే. మన సఫలము, ప్రగతికి ఈ ఉపదేశములే పునాదులు. అహ్మదీ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఉపదేశము మేరకు మనము నిజమైన రీతిలో ఈ ఉపదేశములపై శ్రద్ధ వహించినచో మనకు సఫలము లభించును. మన సఫలము తథ్యం. ప్రతి అహ్మదీ తమ బాధ్యతను అర్థము చేసుకున్నచో మన ప్రవర్తనలు, దుఆలతో అనేక సమస్యల పరిష్కారమగును. అల్లాహ్ తఆలా మనకు సహనము, దుఆల అనుగ్రహించుగాక! తమ ప్రీతిని పొందుటకు ఈ విషయములను ఆచరించుటకు కూడ అనుగ్రహించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ

اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ

عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ

لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*